# మళ్లీ గెలిచేది బీఆర్ఎస్సే.. ముఖ్యమంత్రి కేసీఆరే..






ఇల్లెందు: ఓటు అభ్యర్థిస్తున్న ఏఎంసీ చైర్మన్ హరిసింగ్‌నాయక్, ప్రచారంలో మడతా వెంకట్‌గౌడ్, దిండిగాల రాజేందర్, పార్టీ శ్రేణులు, ఇల్లెందు రూరల్: మండల అధ్యక్షుడు రమేశ్, నాయకులు, టేకులపల్లి: ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు

ఇల్లెందు, నవంబర్ 18: రాష్ట్రంలో మళ్లీ గెలిచేది బీఆర్ఎస్సే.. మూడోసారి ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆరే నని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఏఎంసీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ గెలుపును కాంక్షిస్తూ శనివారం పట్టణంలోని 1, 2, 8, 24వ వార్డుల్లో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు దుర్భర పరిస్థితులను ఎదుర్కొన్న ఇల్లెందు పట్టణం నేడు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సహకారంతో అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతున్నదన్నారు. కాంగ్రెస్ చెబుతున్న మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దని సూచించారు. నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి, సంక్షేమాన్ని అందించిన హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ పాషా, కౌన్సిలర్లు కటకం పద్మావతి, మడత రమ, వాంకుడోత్ తారా, నాయకులు కుంటా నవాబ్, సైదులు, పీవీ కృష్ణారావు, రవిశంకర్, కమల్ కోరి, శివ, మునాఫ్, రాజశేఖర్, యాకుబ్, గిరి, అజయ్, మల్లేశ్వరీ, నాగరాజు, రజాక్ పాల్గొన్నారు.

**కేసీఆర్ వీరాభిమాని ప్రచారం..**

భద్రాచలం పట్టణానికి చెందిన సతీశ్ ఈ నెల 1వ తేదీ నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాడు. కేసీఆర్‌కు వీరాభిమాని అయిన సతీశ్ శనివారం పట్టణంలోని 2వ వార్డులో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. కారును గెలిపించాలి, సారును సీఎం చేయాలనే నినాదాలతో ప్రచారం చేస్తున్నాడు.



ఇల్లెందు: ప్రచారం చేస్తున్న కేసీఆర్ వీరాభిమాని సతీశ్

**టేకులపల్లిలో..**

టేకులపల్లి, నవంబర్ 18: ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని బానోత్ హరిప్రియానాయక్ గెలుపు కోసం టేకులపల్లిలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్, నాయకులు బానోత్ రామనాయక్, కిషన్‌నాయక్ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, ప్రతి ఇంటికి చేరిన సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తు కారు గుర్తుపై ఓటు వేసి హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమం లో నాయకులు అనంతుల శ్రీనివాస్, ధారవత్ బాలాజీ, జాలది అప్పారావు, ఆమ్మెడ రేణుక, నాగభూషణం, హుస్సేన్‌నాయక్, భాస్కర్‌నాయక్, కార్యకర్తలు, మహిళలు అభియానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఇల్లెందు రూరల్‌లో..**

ఇల్లెందు రూరల్, నవంబర్ 18: ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ గెలుపు కోసం మండల అధ్యక్షుడు శీలం రమేశ్ ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం మండలంలోని సంజయ్‌నగర్, ఇందిరానగర్, సుభాశ్‌నగర్ గ్రామ పంచాయతీల్లో కరపత్రాలను పంచుతూ కారుగుర్తుపై ఓటు వేసి హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శీలం ఉమ, సర్పంచ్ వల్లాల మంగమ్మ, నర్సయ్య, నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రత్యేక పూజలు ..**

ఇల్లెందు రూరల్, నవంబర్ 18: హరిప్రియ నాయక్ గెలుపును కాంక్షిస్తూ శనివారం పట్టణంలోని జేకేకాలనీలోని సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక ప్రత్యేక పూజలు చేశారు. సంజయ్‌నగర్, ఇందిరానగర్‌లో గడపగడపకు ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇప్పటికే పలు పార్టీలకు చెందిన కుటుంబాలు బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా హరిప్రియను గెలిపించుకుని తీరుతామన్నారు. కార్యక్రమంలో డేరంగుల పోశం, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లెందులో వార్ వన్‌సైడే

- గులాబీ పార్టీకి గెలుపు బాటలు
- గల్లీలన్నీ గులాబీమయం
- ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ



ఎమ్మెల్యే హరిప్రియానాయక్‌కు బొట్టుపెట్టి ఆశీర్వదిస్తున్న మహిళ

ఇల్లెందు రూరల్, నవంబర్ 18: ఊరూ వాడా, పంట పొలాలు, బస్తీలు, చౌరస్తాలతో పాటు గల్లీలన్ని గులాబీమయవుతున్నాయి..ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చేస్తున్న ప్రచారం గెలుపు బాటలు వేస్తున్నాయి..డప్పులు, నృత్యాలు, కేరింతలు, జై తెలంగాణ..జై కేసీఆర్ నినాదాలు ఆకాశాన్నంటుతున్నాయి.. తలకు గులాబీటోపి, మెడలో కండువా, చేతిలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలతో కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేస్తున్నారు. ఉదయం 9 నుంచి ప్రారంభమైన ప్రచారం రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుంది.. బీఆర్ఎస్ శ్రేణుల్లో మళ్లీ సీఎం కేసీఆర్ అధికార పగ్గాలు చేపట్టాలన్న సంకల్పంతో ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.. దీంతో కాంగ్రెస్ పార్టీ వెన్నులో వణుకు మొదలువుతుంది.. వారం రోజుల నుంచి ప్రత్యర్థులు వేస్తున్న ఎత్తులకు తలకిందులు చేస్తూ ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. హరిప్రియకు టికెట్ రాదన్న వాదన దగ్గరి నుంచి బీఫామ్ వచ్చే వరకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆమెకు బీఫాం వచ్చాక కొంతమంది బీఆర్ఎస్‌కు వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. బీఆర్ఎస్ ఎవరెస్టు శిఖరం లాంటిది. ఎందరో వస్తారు..ఎందరో పోతారు. అందరికి ఒక పదవి, గౌరవాన్ని ఇచ్చి స్వాగతించిన పార్టీని వీడినా ఇల్లెందులో బీఆర్ఎస్‌కు ఎలాంటి ఢోకా లేదంటున్నారు విశ్లేషకులు. పది రోజుల క్రితం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ పార్టీలో చేరికతో ప్రత్యర్థుల ప్రచారాలు పటాపంచలయ్యాయి. దీంతో బీఆర్ఎస్ కార్యకర్తల్లో నూతన జోష్ నిండుకుంది. హరిప్రియనాయక్ చేస్తున్న ప్రచారానికి యువత, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు,ఉద్యోగులు, వ్యాపారులు బ్రహ్మరథం పడుతున్నారు. ఉదయం 9 గంటలకే నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో ప్రచారానికి హాజరవుతూ నెత్తిన బీఆర్ఎస్ టోపీతో పాటు కండువాలు ధరించి చేతిలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధితో కూడిన కరపత్రాలు, ఎమ్మెల్యేగా హరిప్రియనాయక్ ఇల్లెందులో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హిరిప్రయకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న అభ్యర్థి హరిప్రియ, పక్కన వెంకట్‌గౌడ్




ఎమ్మెల్యే హరిప్రియకు భారీ ర్యాలీతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు,(ఇన్‌సెట్)కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

# కేసీఆర్ పాలనలో ఇంటింటా సంక్షేమం

- సబ్బండ వర్గాల అభ్యున్నతే బీఆర్ఎస్ ధ్యేయం
- ఐదేళ్లలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశా
- మరోసారి ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేస్తా..
- బీఆర్ఎస్ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే హరిప్రియ

కారేపల్లి, నవంబర్ 18: స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందాయని, సబ్బండ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పాలన అందిస్తున్న బీఆర్ఎస్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పార్టీ అభ్యర్థి, ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియా నాయక్ అన్నారు. శనివారం మండలంలోని పాతలింగాల, నెమలిపురి, పింజరమడుగు, తాళ్లగూడెం, టేకులతండా, జాస్తిపల్లి గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాతలింగాలలో ఎమ్మెల్యేకు గ్రామస్తులు మంగళహారతి, డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు గ్రామస్తులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందాయని, లబ్ధిదారులు మళ్లీ కేసీఆర్‌నే సీఎం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఐదేళ్లలో ఇల్లెందు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, అందులో కామెపల్లి మండలానికి అధిక ప్రాధాన్యమిచ్చినట్లు గుర్తు చేశారు. తనను మరో సారి ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ నెల 30న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. తొలుత కూలీలతో కలిసి ఎమ్మెల్యే పత్తి తీశారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామశాఖ, పోలింగ్ బూత్ లెవల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.